# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం | 27 | ఫిబ్రవరి | 2025 | పేజీలు: 4


## నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోరా హెూరీగా ముగిసిన ప్రచారం
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికా రులు
- భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- ఓటు వేసేందుకు సిద్ధమైన పట్టభద్రులు ఉపాధ్యాయులు



2

# జిల్లాలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు

- శివాలయాలకు పోటెత్తిన భక్తులు
- ఓం నమశ్శివాయ నినాదంతో మారు మ్రోగిన ఆలయాలు
- శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు



ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి): మహాశివరాత్రి పర్వదినం సంద ర్భంగా బుధవారం శివాలయా లన్నీ భక్తులతో కిటకిటలాడా యి. రెండు రోజులపాటు జరిగే ఈ మహాశివరాత్రి ఉత్సవాలు ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా జరిగాయి మొదటి రోజున బు ధవారం తెల్లవారుజామునే భ క్తులు ఆలయాలకు పరుగులు తీశారు. దీనికి ముందుగా ఆల యాలన్నీ వివిధ రంగులతో వి ద్యుద్దీకరణలతో అలంకరించా రు. తెల్లవారుజామునే భక్తులు నిద్రలేచి స్నానాలు ఆచరించి ఆలయాలకు పరుగులు తీసి ప్రత్యేక పూజలు చేశారు. శం భో శంకర, హర హర మహా దే వ, ఓం నమశ్శివాయ అనే ని నాదాలతో శివాలయాన్ని హెూ రెత్యాయి. మహిళలు పెద్ద ఎ త్తున పోటెత్తారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ శివాలయాల్లో పెద్ద ఎత్తున

..మిగతా 2లో



ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి భారీ మొత్తంలో

## విక్రయిస్తున్న మద్యం పట్టివేత

- మద్యం విలువ సుమారు 21 లక్షల 50 వేల రూపాయలు
- ప్రెస్ మీట్ నందు వెల్లడించిన కాగజ్నగర్ డీఎస్పి రామానుజం
- పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్పి వెల్లడి

3



పరమశివుడి దయా కటాక్షాలు

## అందరికీ కలగాలి

మహాశివరాత్రి సందర్బంగా శివుడిని దర్శించుకున్న ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి) మండలంలోని సాలేవాడ (బి) గ్రామంలో మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మబొజ్జు పటేల్ కుటుంబ సభ్యులతో కలిసి

..మిగతా 2లో

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్**

**తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)** ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికల నియామావళి నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియామవళి నిబంధనలు పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటున్న నేపథ్యంలో 200మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయన్నారు.శాంతియుత వాతావరణం లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ విజయవంత ముగిసేంత వరకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు

**పోరా హెూరీగా ముగిసిన ప్రచా రం**

**ఏర్పాట్లు పూర్తిచేసిన అధికా రులు**

**భారీ పోలీస్ బందోబస్తు ఏర్పా టు**

**ఓటు వేసేందుకు సిద్ధమైన ప ట్టభద్రులు ఉపాధ్యాయులు**

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి)** సాధారణ ఎన్నికలను తల పిం చే విధంగా జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం హెూరాహెూరి గా జరిగింది. కరీంనగర్, అది లాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎ మ్మెల్సీకి నేడు ఎన్నికలు జరగ నున్నాయి. అందుకు అధికా రులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా ఆధ్వర్యం లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో జిల్లాలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు జర గనున్నాయి. జిల్లాలో పట్టభ ద్రుల ఎమ్మెల్సీ కి 14935 మం ది ఓటర్లు, ఉపాధ్యాయ ఎమ్మె ల్సీకి 1593 మంది ఓటర్లు త మ ఓటు హక్కును వినియో గించుకున్నారు. మొత్తం 16,5 28 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోను న్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు పటిష్ట నిఘా తోపాటు సీసీ కెమెరాలను కూ డా ఏర్పాటు చేశారు. ఓటర్లకు తగిన 39 పోలింగ్ కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. ఇందు కుగాను 264 మంది పోలింగ్ సిబ్బందిని సైతం నియమిం చా రు. వీరంతా బుధవారం సా యంత్రం సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల ద్వారా తరలి వెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అ వాంఛనీయ సంఘటనలు చో టు చేసుకోకుండా దాదాపు 400 మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు పోలింగ్ కేం ద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. గత నెల రో జులుగా జిల్లాలో సాధారణ ఎ న్నికలలో తలపించే విధంగా వి విధ పార్టీల నాయకులు హెూరా హెూరిగా ప్రచారం నిర్వహిం చారు. ఈసారి టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంది. కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య హెూరాహెూరీగా ఎన్నికల ప్ర చా రం జరిగింది. బిజెపి తరఫున పట్టభద్రుల స్థానానికి అంజిరెడ్డి ఉపాధ్యాయ స్థానానికి కొమురయ్య భరిలో ఉండగా, కాంగ్రెస్ పార్టీ తరఫున కేవలం పట్టబ ద్రుల స్థానానికి మాత్రమే అభ్య ర్థి ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధి నేత నరేందర్ రెడ్డి రంగంలో ఉ న్నారు. ఇదిలా ఉండగా స్వ తంత్ర అభ్యర్థిగా రంగంలో ఉ న్న ప్రసన్న హరి కృష్ణ కూడా జి ల్లాలో విస్తృతంగా ప్రచారం ని ర్వహించారు. బీసీ నినాదంతో నిర్వహించిన ఎన్నికల ప్రచారా నికి కొంత మేరకు పట్టభద్రులు ఆకర్షితు లైనట్టు తెలుస్తోంది అయినప్పటికీ జిల్లాలో హెూరా హెూరీగా త్రిముఖ పోటీ ప్రచా రం జరిగింది.

# జిల్లాలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు





**మొదటి పేజీ తరువాయి...**

భక్తులు క్యూ కట్టారు. శివలింగా నికి ప్రత్యేక పూజలు చేసి మొ క్కులు తీర్చుకున్నారు. ఇచ్చో డ మండలం లోని సిరిచెల్మ గ్రా మంలో ఉన్న పురాతన శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయానికి భ క్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. సిరికొండ మండలం కేంద్రం లో ని కొండాపూర్ పురాతన శివా లయానికి, నిర్మల్ జిల్లా దిల వార్ పూర్, బూరుగుపల్లి, ఉ ట్నూర్, నార్నూర్, జైనూర్, ఖానాపూర్, ఆసీఫాబాద్, చెన్నూర్ తదితర ప్రాంతాలలో ఉన్న పురాతన శివాలయాల కు కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేలు ఎంపీలు శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

**బూరుగుపల్లి లో ఎం పి గోడం నగేష్.....**

ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ నిర్మల్ జిల్లాలోని బూరుగుపల్లి శివా లయంలో శివరాత్రి సందర్భం గా పూజలు నిర్వహించారు.

ఈ సందర్బంగా ఆలయ పూ జారులు ఎంపీ ని శాలువాతో సన్మానించారు. ప్రత్యేక అర్చ నలు చేశారు. ఎం పి తో తాంసి మాజీ జడ్పీటీసీ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రా జు, నాయకులు కనపర్తి చం ద్రకాంత్ తదితరులు పాల్గొ న్నారు

**ఆడలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జైనథ్ మం డలం స్వగ్రామం ఆడ లో గల శివాలయాన్ని ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ కుటుంబ సమేతంగా బుదవారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆ లయంలో ప్రత్యేక పూజలు జరిపారు.ఆలయ కమిటి స భ్యులు, నిర్వాహకులు ఆయ నకు సాదర స్వాగతం పలికా రు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్ర త్యేక పూజలు, అభిషేకాలు జరిపి పరమ శివుడిని కొలిచా రు. అంతకుముందు గ్రామంలో నిర్వహించిన పల్లకి సేవలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే పాయల్ శంకర్ మాట్లా డుతూ పరమ శివుడి కృపా క టాక్షాలతో ప్రజలంతా సుభిక్షం గా జీవించాలని అన్నారు. ప్రజ లందరికి మహా శివరాత్రి పర్వ దిన శుభాకాంక్షలు తెలిపారు.

**కైలాస్ టేక్డిని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యె అనిల్ జాదవ్**

మహా శివరాత్రి సందర్బంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కుటుబ సమేతంగా ప్రముఖ పుణయక్షేత్రం కైలాస్ టెక్డి ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శిం చుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేవుని కృప, లింభాజీ మహారాజ్ ప ట్టుదల వల్లనే ఆలయం అభి వృద్ధి జరుగుతుందన్నారు. భ క్తుల సౌకర్యం కోసం ఆలయ అభివృద్ధి కోసం తనవంతు స హాయ సహకారం ఉంటదన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ స ర్పంచులు, ఎంపీటీసీలు, నా యకులు పాల్గొన్నారు.

**బోరంచు శ్రీకాంత్ రెడ్డి.....**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మావల లో ని శివాలయంలో కుటుంబ స మేతంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ ఆ భో ళాశంకరుడి కరుణా కటాక్షాల తో సుఖసంతోషాలతో ఉండా లని ప్రార్థించినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# సామూహిక వివాహాలకు వెడ్మ ఫౌండేషన్ తరుపున 50 వేల రూపాయల సరకులు అందజేత



**జైనూర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-(యూ) మండలంలోని మహాగాం గ్రామంలో బుధవారం రోజున మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సూరోజీ బాబా పుణ్యథితిని పురస్కరించుకొని నేడు జరగబోయే 16 సామూహిక వివాహాలకు వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించేందుకు వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తనవంతుగా 50 వేల రూపాయల విలువగల నిత్యావసర సరుకులను గ్రామస్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్, కనక గంగారాం వెడ్మ ఫౌండేషన్ సభ్యులు కోరేంగ అక్షయ్,మెస్రం నగేష్, గ్రామ పెద్దలు మెస్రం అంబాజీ, మాజీ సర్పంచ్లు రాజేశ్వర్, భూపతి, గ్రామస్తులు లింగు, మాధవ్ రావు, దత్తు విషంరావు, తదితరులు పాల్గొన్నారు.



# పరమశివుడి దయా కటాక్షాలు అందరికీ కలగాలి

**మొదటి పేజీ తరువాయి...**

పరమ శివుడు నిదర్శించుకున్నా రు. ఎమ్మెల్యే సతీమణి దృప త, కుమారుడు నీతిష్ పటేల్ లు శివాలయంలో శివలింగాన్ని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ బో లా శంకరుడి ప్రేమ, దయ, కరు ణ కటాక్షాలు ఎల్లప్పుడు సకల జగతిపై ఉండాలని వేడుకున్నా రు. పాడి పంటలు బాగా పం డి, ప్రపంచమంతా సుఖ సంతో షాలతో ఉండాలని ప్రార్థించా రు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతుల ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి
# భారీ మొత్తంలో విక్రయిస్తున్న మద్యం పట్టివేత

**మద్యం విలువ సుమారు 21 లక్షల 50 వేల రూపాయలు**

**ప్రెస్ మీట్ నందు వెల్లడించిన కాగజ్నగర్ డిఎస్పి రామానుజం**

**పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్**

**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్పి వెల్లడి**

**కౌటాల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం గూడెం గ్రామం నందు భారీ మొత్తంలో పోలీసులు మద్యం స్వాధీన పరుచుకున్నారు. కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం,ఈ రోజు చింతలమానే పెల్లి పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు తెలిపిన వివరాల ప్రకారం..... జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారికి తేదీ 25/2/2025 రోజున వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు, కాగజ్నగర్ డి.ఎస్.పి బి.రామానుజం గారి పర్యవేక్షణలో కౌటాల సిఐ ముత్యం రమేష్, చింతలమానేపల్లి ఎస్ఐ నరేష్ , బెజ్జూర్ ఎస్ఐ కే ప్రవీణ్ మరియు కౌటల ఎస్ఐ ఎన్ మధుకర్ లు గూడెం గ్రామంలో రైడ్ చేయగా గూడెం గ్రామంలో గల శ్రీనిధి వైన్ షాప్ ఓనర్ అయిన కోడిపక సత్యనారాయణ ఏ సంతోష్ అనే వ్యక్తి, ప్రస్తుతం తెలంగాణలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ఉన్నందున కోడ్ నిబంధనల ప్రకారం వైన్ షాప్ బంధు ఉండడంవల్ల, తను వైన్ షాప్ తెచ్చిన మద్యమును అక్రమంగా వైన్ షాప్ పక్క రూములో నిల్వ ఉంచి తన షాపులో పనిచేస్తున్న వ్యక్తి అయిన గూడెం గ్రామం కు చెందిన కంపరి అంజన్న తో నిబంధనలకు అతిక్రమించి మద్యాన్ని అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది, పంచుల సమక్షంలో మద్యాన్ని సీజ్ చేసి అతని దగ్గర మొత్తం ఇరవైలక్షల ఇరువై నాలుగు వేల నూట అరువై (2024160 /-) రూపాయలు విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది. మరియు అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు వ్యక్తులు, 01) రామగిరి. శెనకర్ వద్ద 98,400 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది. 02) కుశతురివారి ఆకాశ వద్ద 19,200 /-రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది. 03) సంతోష్ జైస్వాల్ వద్ద 9,130 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది, మొత్తం గ్రామం లో 21,50,890 /- రూపాయల మద్యం స్వాధీనం చేసుకొనినది. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా అక్రమ లాభార్జన కొరకు మద్యం అమ్మిన వ్యక్తులు మరియు మద్యం షాప్ ఓనర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయనైనది, ఎవరైనా ఎలక్షన్ నిబంధనలను అతిక్రమించి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలుతీసుకోబడును. ఇంతటి భారీ మద్యం ను స్వాధీనపర్చుకోవడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐ మను, కానిస్టేబుల్స్ విజయ్,విజయ్, తిరుపతి , హెడ్ కానిస్టేబుల్స్ దినకర్ , మహేష్ , ఆనంద్ మరియు టీజీఎస్పి సిబ్బందిని, పోలీస్ అధికారులను ఎస్పీ అబినందించినారు.

## నేతకానీ మహర్ సేవా సంగం జిల్లా కమిటీని ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బీబెల్లంపల్లి నియోజకవర్గం మాజీ కార్మిక శాఖ మంత్రివర్యులు బెల్లంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గడ్డం వినోద్ బుధవారం రోజున నేతకానీ మహార్ సేవా సంగం మంచిర్యాల జిల్లా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గోమాస శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి రాజ్ కుమార్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి స్వీట్ తినిపించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు గట్టు శివలింగు, గట్టు బానేష్,ఆగిడి భీంరాజ్, దుర్గం మహేందర్ మరియు మండల నాయకులు ఆగిడి అశోక్, దుగుట విలాస్, గోమాస ప్రశాంత్, గోమాస మహేష్, గొల్లపల్లి మహేష్, దుర్గం రవి, దాగం రవి కుమార్, కోట బాను, ముడిమాడుగుల లింగయ్య, జనగామ రవీందర్ , కుడుక రాజ్ కుమార్, కొండగొర్ల శేఖర్, దుర్గం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్నాపూర్ గ్రామంలో ఘనంగా
# మహా శివరాత్రి మహోత్సవ వేడుకలు





**జైనూర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో శ్రీ సిద్దేశ్వర్ సంస్థాన్ శ్రీ పరమహంస సద్గురు పూలజీ బాబా ధ్యాన కేంద్రం యందు మహా శివరాత్రి వేడుకలు సందర్భంగా పూలజీ బాబా సమాధి పూజ చేసి బాబా సతీమణి ఇంగిలే దుర్పాత బాయి తనయుడు కేశవ్ రావు వమాన్ ఇంగిలే చేతుల మీదుగా పూజ చేసి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం జ్యోతి ప్రజ్వలన ధ్వజారోహన ధ్యాన ధారణతో కార్యక్రమం ప్రారంభించారు ధ్యాన మందిరంలో బాబా సమాధి దర్శనం కొరకు భక్తులు భారీగా తరలివచ్చారు మహారాష్ట్ర తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం కార్యక్రమం సంస్థాన్ కమిటీ తరుపున నిర్వహించడం జరుగుతుంది అని తెల్పారు భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జర్గాకుండా జైనూర్ సీఐ రమేష్ ఏస్ ఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీస్ బారి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సంస్థాన్ ఉప అద్యుక్షుడు వమాన్ ఇంగిలే నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ కమల విద్యుత్ అధికారి సేసేరావు రాయ్ సెంటర్ జిల్లా మెడి మేస్రం దుర్గు పటేల్ లింగపూర్ ఏస్ ఐ గంగన్న డిటీడీఓ గంగారాం కార్యదర్శి దాదా రావు దూక్రే సుభాష్ గంగాధర్ రంగారావు దంబి పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# జనహిత అన్నపూర్ణ 315వ సారి అన్నదాన కార్యక్రమం

## మచ్చ రవి జ్ఞాపకార్థం అన్నదానం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 315 వ సారి బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 315 వ సారి దాత జగిత్యాల వాస్తవ్యులు కీ.శే. మచ్చ రవి జ్ఞాపకార్థం వారి మిత్రులు ఎస్ ఎస్ సి 1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ హైస్కూల్, కాగజ్ నగర్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కుల మతాలకతీతం బెల్లంపల్లి పట్టణం

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)** మహాశివరాత్రి సందర్భంగా సబ్బనీ కృష్ణ,అరుణ్ ఇంటి ముందట జరిగిన శివుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ టౌన్ మైనార్టీ అధ్యక్షులు అలీ , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణ ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసి ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.



# బుగ్గ దేవాలయంలో ఆటో చార్జీలు వసూలు చేయడం ఆపేయాలి

### ప్రెసిడెంట్ కట్ట రాంకుమార్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయితీ పరిధిలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర సందర్భంగా బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతరలో ఆటోలకు పార్కింగ్ లో పార్కింగ్ చార్జీలు వాసులు చేయడంపై బుధవారం బెల్లంపల్లి ఆటో యూనియన్ మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ ఆలయ కమిటీ పై విమర్శలు చేశారు బుగ్గ జాతరలో ప్రయాణికులను తీసుకువెళ్లడానికి ఆటోపార్కింగ్ స్థలం లేకుండా వచ్చిన ప్రతి ఆటో కు ఆటో పార్కింగ్ ఛార్జ్ అక్రమంగా 70 రూపాయలు వసూలు చేస్తున్నారు, ప్రజల సౌకర్యం కోసం నడిపిస్తున్న ఆటోల దగ్గర వసూలు చేయడం ఏంటని విమర్శలు చేశారు. జిల్లా అధికారులు, ఎండోమెంట్ అధికారులు ఆటో పార్కింగ్ లేకపోవడంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. కాబట్టి అధికారులు ఆటో పార్కింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఆటో పార్కింగ్ చార్జి లు ఎత్తివేయాలని డిమాండ్ చేసారు, లేనియెడల జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకువెళ్తాం, డైలీ నడుపుకుని జీవిస్తున్న ఆటోల దగ్గర నుంచి ఆటో పార్కింగ్ అక్రమంగా వసూలు చేస్తే ఊరుకోమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా చేరవేర్చుటలో ఆటో డ్రైవర్లది కీలకపాత్ర పోషిస్తున్న ఆటో ల దగ్గర నుండి ఆటో పార్కింగ్ లో అక్రమ వసూల్ ఆపివేయాలి లేనియెడల రానున్న జాతరలకు ముందే ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వేలాల మల్లికార్జున స్వామి ఆలయం సందర్శించిన రామగుండం సీపీ





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి)** రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.,(ఐజి) జైపూర్ మండలం వేలాల మల్లికార్జున స్వామి ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపిఎస్., లతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకి వచ్చిన భక్తులు వంట వండుకోవడానికి వెలిగించిన పొయ్యిలు వంట అయిపోగానే వెంటనే ఆర్పీ వేయాలి. అదేవిదంగా బోనాలు వండి దీపాలు పెట్టడం జరుగుతుంది చుట్టూ ఎండిన గడ్డి ఎండిన ఆకులు ఉన్నాయి కావున అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉంది గనుక జాగారం ఉండేవారు తప్పకుండా తెలివితో ఉండి దీపాలను గమనిస్తూ ఉండాలని, ఈ విషయం లో ప్రజలు కూడా సహకరించాలని సిపి భక్తులకు ప్రజలకు సూచించారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనం కి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్ర దర్శనం జరిగింది అని ఒక మంచి అనుభూతి తో ఆనందం గా వెళ్లే లాగా చూడాలి అని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరిగింది అని తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు అన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ శ్రీరాంపూర్ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు






### జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

### 400 మంది పోలీసు సిబ్బంది తో జిల్లా వ్యాప్తంగా బందోబస్తు

### డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఏ ర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎ స్పీ

### ప్రశాంత వాతావరణంలో ఎన్ని కల నిర్వహణకు అధికారులకు విధులను కేటాయింపు

### పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి)** నేడు జరుగ నున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల సం దర్భంగా జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు సిబ్బందితో ప టిష్ట బందోబస్తు ఏర్పాటు చే యడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. బుధవారం మధ్యా హ్నం స్థానిక టీటీడీసీ లో ఏ ర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ స్వ యంగా పరిశీలించి అధికారు లకు, సిబ్బందికి పలు సూచన లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పో లీసు అధికారులు, సిబ్బందికి జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 పో లింగ్ లొకేషన్లు 39 పోలింగ్ స్టేషన్ లో ప్రత్యేకంగా 8 రూట్ల లో ఏర్పాటుచేసిన మొబైల్ రూట్ పార్టీలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాట్స్, క్యూఆర్టి స్ట్రైకింగ్ ఫోర్స్, ఇద్ద రు డీఎస్పీ ఆధ్వర్యంలో స్పెష ల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను, ప్రత్యే కంగా జిల్లావ్యాప్తంగా నిఘా బృందాలను ఏర్పాటు చేసి ఎ లాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూ ర్తి అయ్యే విధంగా బందోబస్తు ప్రక్రియను పూర్తి చేసినట్లు సి బ్బందికి విధులను కేటాయించి నట్లు తెలియజేశారు. ముఖ్యం గా నేడు జరగబోయే పోలింగ్ లో ఉపాధ్యాయ విద్యావంతు ల ఎన్నికలలో దాదాపు 16,147 మంది ఓటర్లు ఓటు హక్కు ను వినియోగించుకోనునట్లు తెలిపారు. ఎన్నిక సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ (సెక్షన్ 14 4) అమలులో ఉంటుందని 100 మీటర్ల, 200 మీటర్ల పరి ధిలో ఆంక్షలు ఉంటాయని ఎ వరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిం చిన గొడవలు సృష్టించడానికి చూసిన వారిపై చట్టప్రకారం క ఠిన చర్యలు తీసుకోవడం జ రుగుతుంది జిల్లా ఎస్పీ తెలిపా రు. పోలింగ్ కేంద్రాల వద్ద గుం పులు గుంపులుగా తిరగడం, పార్టీ జెండాలను పార్టీ గుర్తుల ను ధరించి లోపలికి వెళ్లడం ప్ర దర్శించడం లాంటివి చేయకూ డదని తెలిపారు. మొబైల్ ఫో న్లు ఎలక్ట్రానిక్ వస్తువులకు పో లింగ్ కేంద్రంలోనికి అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పి ఆపరే షన్ బి సురేందర్రావు, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీ వన్ రెడ్డి, సీఐలు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.